11

విషయము నంబరు :- 221

రి.క.నం.1303/78, ఎఫ్-3,

విషయము:- నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం అభివృద్ధి ఏరియా -మునిసిపాలిటీలు -పంచాయితీలు- పట్టణ పరిమితిలో వున్నట్లు నోటిఫై చేయు ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయితీ యాక్టు - ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ యాక్టులోని అధికారములు ఊడా ఏరియాలో యున్న మునిసిపాలిటీలకు, పంచాయితీలకు తీసివేసి, ఊడాకు బదిలీచేయుటగురించి సెక్షను 36(1) యొక్క ఆంధ్రప్రదేశ్ అర్బన్ఏరియాస్ డవలప్మెంటు యాక్టు 1975 నోటిఫికేషను చేయుట గురించి.

- - - - - - - - - -

విశాఖనగరాభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ అర్బన్ఏరియాస్ డవలప్మెంటు యాక్టు 1975, తే 17-6-78 దీన 553.82 చ. మైళ్ళు విస్తీర్ణము తో ఏర్పాటుచేయ బడినది, మరియు ఇది విశాఖపట్నం, అనకాపల్లి, భీమునిపట్నం, ఎస్.కోట యలమంచిలి తాలూకాల 230 గ్రామములు విశాఖపట్నం నగరపాలక సంస్థ మరియు అనకాపల్లి, భీమునిపట్నం, విజయనగరం, మునిసిపాలిటీలతో వ్యాపించి యున్నది.

ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియా స్ డవలప్మెంటు యాక్టు 1975యొక్క సెక్షను 13(4)క్రింద " ఊడా ఏరియాలో వున్నభూములలో అభివృద్ధి కార్యక్రమములు ఒక వ్యక్తిచేగాని, ఒక సంస్థచేగాని, గవర్నమెంటు డిపార్టుమెంటులో సహా ఊడా ప్రాంతమూలకమ్మైన అనుమతి లేనిదే చేయరాదు. కాని యింతకుముందు అనగా అర్బన్ఏరియాస్ డవలప్మెంటు యాక్టు 1975 పెట్టక ముందు, సదరు అధికారములు ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీ యాక్టులోని సెక్షను 125 మరియు 125ఎ ద్వారా మరియు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల యాక్టు 1965 లో చాప్టరు 4ల ద్వారా, గృహనిర్మాణములు, ఇన్స్టలేషను మొదలగునవి క్రమబద్ధీకరణ చేయబడినవి. సదరు అధికారములు ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీ యాక్టు మరియు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల యాక్టు ద్వారా ఆయా మునిసిపాలిటీలు, గ్రామపంచాయితీలు, వాటి ఏరియాలో ఉపయోగించ బడినవి. ఆంధ్రప్రదేశ్ అర్బన్ఏరియాస్డవలప్మెంటు యాక్టు, 1975లో సెక్షను 57(3)(బి)ల ద్వారా పై అధికారములు అధిక్రమించ బడినవి. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల యాక్టు, ఆంధ్రప్రదేశ్గ్రామపంచాయితీల యాక్టులద్వారా టౌను ప్లానింగు షరతులు మొదలగునానిని వాటిఏరియాలో అనుసరించుటకు, అభివృద్ధిక్రమబద్ధీకరణ చేయుటకుసరియైన పద్ధతిలో లేదు. అందుచే యీ విషయమై గవర్నమెంటు వారిని ఆంధ్రప్రదేశ్గ్రామ పంచాయితీ యాక్టు మరియు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల యాక్టులోని సదరు అధికారములు తొలగించి ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియాస్ డవలప్మెంటు యాక్టు 1975లో సెక్షను 13 క్రింద ఊడా కు దఖలు పడినట్లు చేయమని కోరడము జరిగినది. మరియు అట్టి అధికారములను సెక్షను 56(1) ఎ.పి.యు.ఎ డవలప్మెంటు యాక్టు ప్రకారము గ్రామ పంచాయితీలకు మునిసిపాలిటీలకు డెలిగేటు చేయ వచ్చును.

డైరక్టరు ఆఫ్ టౌను ప్లానింగు, హైదరాబాదు వారు వారి లేఖ తే 31-1-79 దీ ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయితీ యాక్టులోని సెక్షను 125 క్రింద జి.ఓ.యమ్.యస్.నం 337, (పంచాయితీ రాజ్) తే 12-10-78 ద్వారా ఊడా ఉపాధ్యక్షులకు సదరు అధికారము యివ్వమని

(.. 2వ పేజీ)

12



గవర్నమెంటువారిని కోరడము జరిగినది. ఈ విషయములో గవర్నమెంటువారికి విపులముగా రిపోర్టు చేయడము జరిగినది. ఈ కార్యాలయపు లేఖ తే 7-3-79 దీ ద్వారా సదరు అధికారములు ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియాస్ డెవలప్‌మెంటు యాక్టు 1975లోని సెక్షను 36(1) కింద గ్రామ పంచాయితీలకు, మున్సిపాలిటీలకు తీసివేసి హైదరాబాదు నగరాభివృద్ధి సంస్థకు దఖలు పరచినట్లుగానే చేయమని గవర్నమెంటువారిని కోరడము జరిగినది. అలా పునఃగా గవర్నమెంటువారు లేఖ తే 13-3-87 దీ ద్వారా సదరు విషయమై బోర్డువారి తీర్మానము పంపవలసినదిగా కోరడము జరిగినది.

అందువలన సదరు విషయము ఆమోదము కొరకు బోర్డు వారిముందుంచడమైనది.

221. ఆమోదించడమైనది.